శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో దేవాలయాల అభివృద్ధి : వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**ఆత్మకూరు, ఆగస్టు7,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో వెలసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ అలఘనాథస్వామి వారి మహా కుంభాభిషేకంలో వారు పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు , సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయ శిఖరానికి అభిషేకం చేసి అలఘనాథస్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణ మండపంలో జరిగిన శ్రీదేవి భూదేవి సమేత అలఘనాథస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 800ఏళ్ళ చరిత్ర ఉన్న శ్రీ అలఘనాథస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వామివారి పునః ప్రతిష్ఠ చేసి 12ఏళ్ళు అవుతున్న సందర్భంగా మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆలయాల పవిత్రత, హిందూ ధర్మ రక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సిఎం చంద్రబాబు అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాలు అభివృద్ధికి100కోట్లు కేటాయించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించున్నారని ఇప్పటికే పింఛన్ల పెంపు , అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీస్సులు అందాలన్నారు.

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర ఉన్న అలఘనాథస్వామిని దర్శించుకోవడం సంతోషంగాఉందన్నారు. ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఆలయం అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అలఘనాథ స్వామి ఆశీస్సులతో జిల్లాతోపాటు ఆత్మకూరు ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి దంపతులు, టిడిపి నాయకులు కేతరెడ్డి వినోద్‌రెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కంచి పరమేశ్వర్‌రెడ్డి దంపతులు,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త** చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్‌సాహెబ్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్‌ఓ హుస్సేన్‌సాహెబ్ మాట్లాడుతూ చేనేత కార్మికుల అవిరళ కృషి, త్యాగఫలితమే ఈనాటికి కూడా చేనేత రంగం సజీవంగా ఉందన్నారు. చేనేత అంటే ఒక సూత్రం, గౌరవం అని, ప్రజలందరూ పాశ్చాత్య వస్తువుల మోజులో పడి మన దేశ సంపదను మర్చిపోతున్నారన్నారు. భారతదేశంలో చేనేత రంగానికి ఒక ప్రత్యేక స్థానం వుందన్నారు. మన చేనేతలు తయారుచేసిన వస్త్రాలు దేశవిదేశాల్లో ఖ్యాతిని గడిరచాయని గుర్తుచేశారు. చేనేత కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, సామాజిక పింఛన్లు, రాయితీలు, విద్యుత్ సబ్సిడీ, తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు మొదలైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ కూడా చేనేత వస్త్రాలు ధరించడం, చేనేత కార్మికులను గౌరవించుకోవడం, చేనేత కళను కాపాడుకోవడం ఒక బాధ్యతగా భావించి చేనేతలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తొలుత చేనేత వస్త్రాల ప్రదర్శనను డిఆర్‌ఓ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి మారుతీ ప్రసాద్, ఎల్‌డిఎం మణిశేఖర్, డిసిఓ గుర్రప్ప, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, చేనేత కార్మిక సంఘాల నాయకులు బుధవారపు బాలాజీ, కడిమి వెంకటేశయ్య, నజ్జా వెంకటసురేష్, పముజుల శంకరయ్య, సోమా గోపాల్, కోటేశ్వరరావు, సోమా అనూరాధ, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## భారతదేశ సాంస్కృతిక వారసత్వ సంపద చేనేత



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త** భారతదేశ సాంస్కృతిక వారసత్వ సంపద చేనేత అని, ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను విరివిగా ధరించి చేనేత కళాకారులను ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని గాంధీబొమ్మ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత కార్మికుల ర్యాలీని జేసీ జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత, వస్త్ర పరిశ్రమలకు ఎంతో కృషి చేశారని, స్వదేశీ ఉద్యమంలో భాగంగా ఖాదీని ఉపయోగించి, స్వయం సమృద్ధిని, స్వయం విశ్వాసాన్ని పెంపొందించడానికి ఆయన చేసిన కృషి ఎంతో విలువైనదన్నారు. సింథటిక్ వస్త్రాల కంటే చేనేత వస్త్రాలతోనే ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ఆయన చెప్పారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ కనీసం వారంలో ఒకరోజు అయినా చేనేత వస్త్రాలను ధరించి, చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందన్నా రు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, చేనేత కార్మిక సంఘాల నాయకులు బుధవారపు బాలాజీ, కడిమి వెంకటేశయ్య, నజ్జా వెంకట సురేష్, పముజుల శంకరయ్య, సోమా గోపాల్, కోటేశ్వరరావు, సోమా అనూరాధ, పలువురు చేనేత సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు.



## వీఆర్ హైస్కూల్‌లో పేద విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్స్ కేటాయించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగష్టు7,ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు నగరంలోని నగర డిప్యూటీ మేయర్ కార్యాల యంలో గురువారం నాడు మీడి యా సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ మేయర్ యాదవ్. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారా యణపై అనేక రకాల ఆరోపణలు, అభియోగాలు వేయడం మంచిపద్ధతి కాదు ఎమ్మె ల్సీ చంద్రశేఖర్‌రెడ్డి. ఏ ప్రభుత్వ పథకమైన అప్లై చేస్తే దానికిఅర్హులైన ప్రతి ఒక్కరిని అధికార యంత్రాంగం పరిశీ లించి ఎవరైతే అర్హులు ఉంటారో వారికే ఆ పథకాలను ప్రభు త్వం అందజేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్ర శేఖర్‌రెడ్డిని అడుగు తున్నానన్నారు. ప్రభుత్వ పథకమైనటువంటి మైపాడు రోడ్డులో ఉన్నటువంటి దుకాణాలను పొదుపు గ్రూపుల్లో ఉండి అప్లై చేసుకున్న పేద మహిళలకు మాత్రమే అది కూడా అధికార యంత్రం పరిశీలించి ఎవరైతే అర్హులవుతారో వారికి మాత్రమే కేటాయించడం జరుగు తుంది. విద్యార్థుల అడ్మిషన్లలో ఎటువంటి అవకతవకలు జరగలేదు మీరు వెళ్లి కావాలంటే పరిశీలించి చూ సుకోండి ప్రతి ఒక్క విద్యార్థి అడ్మిషన్స్ పారదర్శకంగానే జరిగాయి. మంత్రి నారాయణ చొరువతో అంత ర్జాతీయ ప్రమాణాలతో ఒక స్కూల్‌ను ఏర్పాటు చేస్తే దాన్ని కార్పొరేట్ స్కూల్ అని అనడం సమంజసం కాదు. వీఆర్ హైస్కూల్‌కి అప్లై చేసిన ప్రతి ఒక్క విద్యార్థులను మంత్రి నారాయణ బృందం దగ్గరుండి పరిశీలించి నిర్ధారణ చేసి కేవలం పేద విద్యార్థులను మాత్రమే అడ్మిషన్స్ చేయించడం జరిగింది. వీఆర్ హైస్కూల్‌లో కేవలం తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తలకు సంబంధించిన వారికి మాత్రమే అడ్మిషన్స్ ఇచ్చారన్నది అవాస్తవం. ఉదాహరణకు తొమ్మిదవ డివిజన్‌లో కడు పేదలు నివసిస్తున్నటువంటి కుసుమ హరిజనవాడ, రాయపుపాలెం తదుపరి చుట్టు పక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి, మరి ఆ ప్రాంతం ఏ పార్టీకి కంచుకోట చంద్రశేఖర్‌రెడ్డి చెప్పాలా. జెండా వీధి, ఖుద్దుస్ నగర్, మన్సూర్ నగర్, సంతపేట, **మిగతా 2 పేజీలో**

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,ఆగస్టు7ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 15723క్యూసెక్కుల వంతు నవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 37.446టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 300 ,ఎన్ఎఫ్‌సికి 370, పెన్నా డెల్టాకు2750, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 93.540మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే పీ4 లక్ష్యం

### - బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు : జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త** జిల్లాలో పి4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి, బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర పి4పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్లోని శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ దిశగా పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను, మార్గద ర్శిలను ఆగస్టు 15లోగా ఎంపిక చేయాలని సిఎస్ సూచించారు. సుమారు 15 లక్షల బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో బంగారు కుటుంబాలు, మార్గదర్శిలను ఎంపికను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 18870 బంగారు కుటుంబాలను, సుమారు 5 వేల మంది మార్గదర్శిలను ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల బంగారు కుటుం బాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా అందరిని సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్, సిపివో నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, పరిశ్రమలశాఖ జిఎం మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలకు పూర్వ వైభవం తెచ్చేలా ప్రత్యేక దృష్టి



**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని చేనేతలకు తిరిగి పూర్వ వైభవం తెచ్చేలా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఉన్న చేనేతలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.ఈ సందర్భంగా వారికి అధికారంలోకి రాగానే చేనేతల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పాటూరు, గుమ్మలదిబ్బ గ్రామాలకు సంబంధించి లక్షలాది రూపాయల నిధులతో చేనేత క్లస్టర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ క్లస్టర్ ద్వారా 90 శాతం సబ్సిడీతో చేనేతలకు మేలుజాతి నూలు తదితర వస్తువులను అందజేయడం జరుగుతుందన్నారు. భారతదేశంలోనే చేనేత రంగానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, మన చేనేతలు తయారు చేసే వస్త్రాలు దేశ విదేశాల్లో ఖ్యాతిని కూడా ఘడించాయన్నారు. చేనేతల కలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే ఒక బాధ్యతగా భా వించి చేనేతలకు అండగా ఉం డాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారుచేనేత దినోత్సవాన్ని పురస్క రించుకుని చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకం, చేనేత వస్త్రాల పై 5 శాతం జీఎస్‌టీని ప్రభుత్వమే భరించేలా నిర్ణయం చేసుకోవడం హర్షణీయం అన్నారు. వీటితో పాటు5 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని ప్ర భుత్వం నిర్ణయం తీసుకోవడం ఇందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నామన్నారు.. అంతకు ముందు గ్రామ పొలిమేర నుంచి మేళతాళాలు, మంగళవాయి ద్యాలు, పూలవర్షం కురిపిస్తూ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యేను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాలఆల్‌రెడ్డి, జౌళి శాఖ బాడీవో ప్రసాద్‌రావు, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరి రెడ్డి జొన్నవాడ దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,వేగూరు సర్పంచ్ అమరావతి, , చేనేత సంఘాల నాయకులు కె. వెంకటశేష య్య, చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, పురుషోత్తం, వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు,, వెంకటేశ్వర్లు, కూటమి నేతలు మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఆదాల శివారెడ్డి, రవీంద్రరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు చైతన్య, సుధాకర్, జి. అశోక్‌కుమార్, ,.దాసరి మురళి, శ్రీధర్‌నాయుడు, జి. ఉమా, సుబ్బారావు, అల్తాఫ్, ప్రసాద్, బెల్లంకొండ విజయకుమార్, జెట్టి మదన్‌రెడ్డి, డి. శ్రీనివాసులు నాయుడు, వి. రాధాకృష్ణ, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు



## రైల్వే పై ఓవర్ వంతెనకు భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం : ఆర్డీఓ నాగ సంతోషి అనూషా



**మనుబోలు ఆగష్టు 7 ప్రభాతవార్త** రైల్వే పై ఓవర్ బ్రిడ్జిలో భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ వేల్యూ ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తామని నెల్లూరు ఆర్డీఓ నాగసంతోషి అనూషా తెలిపారు. గురువారం మను బోలు రెవిన్యూ కార్యాలయంలో భూములు కోల్పోతున్న రైతుల నుండి వారి పట్టా డాక్యు మెంట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మనుబోలు నుండి చెర్లోపల్లికి వెళ్ళే మార్గంలో త్వర లోనే రైల్వే ఫ్లైఓవర్ వంతెన వస్తుందన్నారు. ఇందుకోసం సర్వే నెంబర్ 220 -1, 220-2లో నాలుగు ఎకరాల నాలుగు సెంట్లు భూమిని సేకరించమన్నారు. అక్కడ విలువ ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. వీరిలో నిజమైన లబ్ధిదారులు ఎవరో గుర్తించుటకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేస్తే వాటిని విచారణ చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఒకరైతుతనకు అన్యాయం జరిగిదంటు తనకు అక్కడ పొలం ఉన్న తనపేరు జాబితలో లేదంటు ఆవేదన వ్యక్తంచేశారు. విషయం విన్న ఆమె విచారణ చేసి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట తహ సిల్దారు రమాదేవి, డిప్యూటి తహసిల్దారు ప్రదీప్‌కుమార్, ఆర్ఐ అరుణ్‌కుమార్,విఆర్ఒలు, శ్రీనివాసులు, నాగార్జునరెడ్డి, తదితరులు న్నారు.

## ప్లాంటేషన్ ఏర్పాటు పనులు పరిశీలన



**సైదాపురం, ఆగష్టు 7, ప్రభాతవార్త** మండల పరిధి లోని తో కలపూడి, చీకవోలు, తుమ్మల త లుపూరు, సైదాపురం గ్రామంలో సుమారు 120 హెక్టార్లలో మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేస్తు న్న ప్లాంటేషన్ పనులను నెల్లూరు అటవీశాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి గురువారం పరిశీలించారు.అనంతరం సైదాపురంలో ఉన్న నర్సరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఆయన వెంట మర్లపూడి సెక్షన్ ఆఫీసర్ లోకేష్, బీట్ ఆఫీసర్లు విజయ్ కుమార్, రవిశేఖర్, గిరిజాకుమారి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆశీర్వాదంతోనే ఎంపీటీసీగా ఎన్నికయ్యాను : చల్లంచర్ల కామేశ్వరి



**విడవలూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త** విడవలూరు బిట్ 1 ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని నెల్లూరులోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు. తెలుగుదేశం పార్టీ ఎంపిటీసీ అభ్యర్థినిగా ఎంపిక చేసి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి చల్లంచర్ల కామేశ్వరి కృతజ్ఞతలు తెలియచేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సహకారంతో విడవలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక టిడిపి నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పర్యవేక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి కలిసిన వారిలో ఈస్టర్ ఛానల్ డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఏటూరు హరి రెడ్డి, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యం రెడ్డి, కోవూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పూండ్ల అచ్యుత్ రెడ్డి తదితరులు వున్నారు.

## కావలిలో అమృత్ పథకం ప్రాజెక్టుల స్థితిగతులేంటి..?



**నెల్లూరు రూరల్ ఆగస్టు 7, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని కావలి, గుడివాడ పట్టణంలో నీటి సరఫరాను అందించే ప్రాజెక్టుల స్థితిగతులు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో 43 కోట్ల అంచనా వ్యయంతో, కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో రూ. 25.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టుల ఆలస్యానికి కారణాలు తెలియజేయాలన్నారు. ఒకవేళ ప్రాజెక్టు ఖర్చు, సమయం మించిపోతే దాని వివరాలు తెలియజేయాలని ఆరా తీశారు. ఈ మేరకు లోక్‌సభలో అమృత్ ప్రాజెక్టులపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు గురువారం సమాధానం ఇచ్చారు. అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ కింద, 27.02.2017న నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి రూ.56.11 కోట్ల విలువైన రెండు నీటి సరఫరా ప్రాజెక్టులను ఏపిఈఎక్స్ కమిటీ ఆమోదించిందన్నారు. అలాగే గుడివాడ పరిధిలో మరో 2 ప్రాజెక్టులను మంజూరుచేసిందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నివేదించిన ప్రకారం, కావలి నగరంలో రూ.13.13 కోట్ల విలువైన ఒక ప్రాజెక్ట్ పూర్తవగా రూ. 42.98 కోట్ల అంచనాతో ఉన్న మరొక ప్రాజెక్ట్ అమలు దశలో ఉందన్నారు. కొవిడ్ 19 ప్రభావం, ముడి పదార్థాలు/కార్మికుల కొరత వల్ల పనుల్లో జాప్యం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపినట్లు వివరించారు. ప్రస్తుతం సవరించిన అంచనా వ్యయం రూ.56.11 కోట్లతో సెప్టెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇక గుడివాడ పట్టణంలో రూ. 41.4 కోట్లతో చేపట్టిన రెండు నీటి ప్రాజెక్టులు పూర్తయినట్లు చెప్పారు.

## పట్టణ వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్ట్ 7 ప్రభాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధి లోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక దర్గామి ట్టలోని జిల్లాపరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో జిల్లాస్థాయి శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు.మున్సిపల్ లెవెల్ కమిటీ చైర్మన్ గా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ నిర్దేశాల మేరకు "అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ" (యూఎల్ఎల్ఎఎస్) అమలులో భాగంగా అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వయోజన విద్య అందించాల్సి న వ్యక్తుల వివరాలను సేకరించాలని సూచించారు. మెప్మా విభాగం నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు, పి 4 కార్యక్రమం అమలులో భాగంగా మార్గదర్శ కులుగా మారిన ప్రజల నుంచి స్వచ్ఛందంగా బోధన అందించే వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తించిన ప్రజలందరికీ వయోజన విద్యకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను నెల్లూరు నగర పాలక సంస్థ ద్వారా పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. నెలవారీ సమీక్ష సమావేశాలను అధికారులు అందరితో నిర్వహించి పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. ఈ శిక్షణ తరగతులలో ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం నోడల్ అధికారి ఎం మస్తాన్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాకాణి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



**నెల్లూరురూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త** నెల్లూరు సెంట్రల్ జైలుకు మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖాత్ అయ్యేందుకు విచ్చేసిన సందర్భంగా కాకాణి కుటుంబాన్ని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పరామర్శించారు. వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో కలిసి సెంట్రల్ జైలులో మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఆయన ములాఖత్ అయ్యారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో శ్రీహరిరెడ్డి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో పాటు త్వరితగతిన నిర్మాణం చేసేలా పనులు పొందిన కాంట్రాక్టర్ తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## కందుకూరు ఏరియా హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### డయాలసిస్ సెంటర్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం



**కందుకూరు, ఆగష్ట్ 07, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏరియా వైద్యశాల ను, గురువారం ఉదయం శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగం (ఓపిడి), అత్యవసర విభాగం, జనరల్ వార్డులు, ప్రసూతి విభాగం తదితర ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి రోగులతో స్వయంగా మాట్లాడి వారికి అందుతున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. మందుల లభ్యత, ఆహార సరఫరా, పరిశుభ్రత అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల హాజరు పట్టిక, పలు రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.. వైద్యులు ఎవరు రోగులకు బయట మెడికల్ షాపులకు మందులు రాస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డయాలసిస్ నిర్వహణపై ఆగ్రహం డయాలసిస్ సెంటర్ లో పేషెంట్లకు తగ్గట్టుగా సిబ్బంది లేకపోవడంపై మేనేజర్ పై ఎమ్మెల్యేగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. డయాలసిస్ పేషెంట్లకు స్లాట్ టైమింగ్ ప్రకారం వైద్య సేవలు అందడంలేదని రోగులు కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాగేశ్వరరావు. డయాలసిస్ రోగులకు సరైన చికిత్స అందించేలా చూడాలని ఆస్పతి సూపరింటెండెంట్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యాధికారులు పనిచేయాలని, సిబ్బంది అందరూ సమయ పాలన పాటించాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు... లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతల వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి




**మనుబోలు ఆగష్టు 7 ప్రభాతవార్త :** యువత పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని జిల్లా పరిశ్రమల ప్రోత్సహ అధికారి శామ్యూల్ అన్నారు. గురువారం మనుబోలులో పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యమ రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సహకాలు అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటు పరిశ్రమలను నెలకొల్పేందుకు యువత నిరుద్యోగులు ఔత్సహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పరిశ్రమ దారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. పారిశ్రామిక విధానంలో పరిశ్రమలు నెలకొల్పేవారికి గతంలో కంటే ప్రస్తుతం అన్ని వర్గాలకు రాయితీల శాతం పెంచినట్లు తెలిపారు. ఈపథకం కింద ఎస్టి ,బిసిలకు పారిశ్రామిక విద్యానంలో 45 శాతం దాకా రాయితీ వస్తుందన్నారు. పిఎంఈజీపి కింద గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేవారికి 35 శాతం, పట్టణప్రాంతల్లో అయితే 25 శాతం రాయితీ వస్తుందన్నారు. మహిళలకు 5 శాతం అదనంగా రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ఐదు కోట్లు దాకా ప్రభుత్వ రుణాలు అందిస్తుందన్నారు. ఆధార్ ,పాన్, బ్యాంకు, అకౌంట్ జెరాక్స్ కాపీలు ఉంటేనే ఉద్యమ రిజిష్టేషన్ చేస్తామన్నారు. బుద్దిమ రిజిస్ట్రేషన్ ఉంటేనే బ్యాంకులో రుణాలు ఇస్తారని అన్నారు. గవర్నమెంట్ ఆక్షన్‌లో పాల్గొనాలి అంటే ఉద్యమ రిజిష్టేషన్ ఉండాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ఉన్నత చదువులు చదివిని యువత ముందుకు వస్తే తగిన ప్రోత్సహం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐపిఒ శ్రీనివాసులు స్టేట్ బ్యాంకు మేనేజర్ సంతోష్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ వెలుగు సిసిలు వెంకటేశ్వర్లు, రాజేశ్వరీ, ప్రసన్నకుమారి, శ్రీనివాసులు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు రాజేంద్రప్రసాద్, బాషా తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం నిర్వహణ కోసం మదన్‌మోహన్‌బాబు ఏర్పాట్లు చేశారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



**దగదర్తి, ఆగష్టు 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దగదర్తి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జే.వాణి మాట్లాడుతూ నవజాత శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధక శక్తి, సంపూర్ణ పోషణ లభించడమే కాక తల్లికి రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయన్నారు. బిడ్డకు మొదటి టీకా తల్లి ముర్రుపాలు అని అన్నారు. పుట్టిన గంట లోపు తల్లిపాలు తప్పకుండా పట్టాలని, అపోహలను వీడి ప్రతి ఒక్కరు తల్లిపాలను 6 నెలలు నిండేదాక ఇవ్వాలని, 7 నెల నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని, బిడ్డను రోగాల భారినపడకుండా కాపాడే ఒకే ఒక సంజీవిని తల్లిపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, స్కూల్ టీచర్ సతీష్, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ప్రభుత్వం అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ పాలకవర్గాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నెల్లూరు రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ నియామకం ఓ కొలిక్కి వచ్చింది. గత నెల రోజుల క్రితమే చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్‌రెడ్డిని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు ప్రకటించి ఉన్న సంగతి అందరికి తెలిసిందే. దీనిపై నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు పి.అనిత కుమారి వార్త ప్రతినిధితో మాట్లాడారు. గురువారం చైర్మన్‌తో పాటు ప్రకటించిన పాలకవర్గం ప్రతిపాదనలను , ప్రభుత్వ ఆమోదం కోసం గుంటూరు కమీషనర్ వారి కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆమోదంపై తమ కార్యాలయానికి జీవో వచ్చిన వెంటనే పాలక వర్గానికి తెలియజేసి పాలనా పగ్గాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు.

## స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 45 మందికి ఉపాధి



**బిట్రగుంట ఆగష్టు 7 ప్రభాతవార్త:** బోగోలు మండలం కప్పరాలతిప్ప గురుకుల పాఠశాల ఎదురుగా స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలో 3నెలరోజుల పాటు ఉచితంగా కంప్యూటర్ కోర్సును నేర్పించి 45 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. వారందరికీ తిరుపతి దగ్గర డిక్సన్ కంపెనీ లో ఉద్యోగాలలో జాయిన్ చేయటానికి తీసుకెళుతునట్లు గురువారం పేర్కొన్నారు. ఇందులో విద్యార్థులు 33 మంది, విద్యార్థినిలు 12 మంది ఉన్నారన్నారు అందులో నెల్లూరు కు చెందిన వారు 10మంది ఉదయగిరి వారు 10మంది గుంటూరు వారు 5మంది దగదర్తి మండలం నుంచి 10మంది బోగోలు మండలం నుండి 10 మంది ఉన్నారన్నారు.

## నేషనల్ డి వార్మింగ్ డే సమన్వయ కమిటీ సమావేశం



**బిట్రగుంట ఆగస్టు 7 ప్రభాతవార్త:** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నేషనల్ డివార్మింగ్‌డే కి సంబంధించిన మండల స్థాయి అధికారుల సమన్వ య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో మండలం తహశీల్దార్ ఎస్.శ్రీనివాసులు రెడ్డి , ఎంపీడీఓ పి. సుబ్రమణ్యం , ఎం ఈ ఓ జయమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోవూరు పల్లి మెడికల్ ఆఫీసర్ ,డి ఆర్ ఎస్ రామకృష్ణ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజిమున్నిసా, పిహెచ్‌యెన్ పద్మావతి లు పాల్గొన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఈ నెల 12న .ఏం ఓ పి అప్ డే .20 న నిర్వహించడం జరుగుతుందిఅని అధికారులు తెలిపారు. మండలం పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల, అంగన్వాడీ కేంద్రాలు మొత్తం 10,880 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం జరుగుతుంది కనుక ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన టీడీపీ నాయకులు



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న మహాలక్ష్మీపురం సమీ పంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాలను గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రవిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించారు. కళాశాల ప్రాం గణంలోని పలు ప్రదేశాలను వారు పరిశీలించి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా రవి బాబు మాట్లాడుతూ ప్రాంగణంలోని వంటగది స్టోర్ రూమ్ పిల్లలు ఉపయోగించి బాత్రూమ్‌లు అన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇటీవల హాస్టల్‌లో నలుగురు పిల్లలకు డీ ఆర్టేషన్ వల్ల కొద్దిగా అస్వస్థతకు గురయ్యారని అది గమనించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం గురుకుల పాఠశాలలో సందర్శించామని ఆయన తెలిపారు. అస్వస్థతకు గురైన పిల్లలకు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో చికిత్స అందించి వారిని డిశార్జ్ చేయడం జరిగిందని వారు స్కూల్‌కు కూడా వెళ్తున్నారని దీనిలో ఒక అమ్మాయి మాత్రమే ఇంకా హాస్పిటల్లో ఉన్నారని ఆ అమ్మాయి కూడా గురువారం డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. అయితే ప్రధానంగా గురుకుల పాఠశాలలో నీటి వసతి సరిగా లేదని ఆ దృష్టికి వచ్చిందని, ఆ విషయం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, నీటి సంఘం అధ్యక్షుడు నాయుడు ఆవుల మునిరత్నం, నీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య, చింత సుమన్, బి.శ్రీనివాసులు, మన్యం జితేంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు వద్దు .. సైన్స్ అవగాహనే ముద్దు

**మర్రిపాడు , ఆగస్టు7, ప్రభాతవార్త :** సమాజంలోని ప్రజలు నేటికీ మూఢనమ్మకాలపూ విపరీతమైన విశ్వాసం ఉందని ఆనమ్మకాన్ని వదలి సైన్స్‌పై అవగాహనా పెంచుకోవడం ఎంతో అవసరమని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య పేర్కొన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని చిలకపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ని విద్యార్థులకు హిరోషీమా డే సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ పై అవగాహన పెంచుకొని అభివృద్ధి పథంలో నడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం జనవిజ్ఞాన వేదిక ఎన్నో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులడు మారుతి కేశవకుమార్, వై.ఏడుకొండలు, జి.రమణయ్య, పి.శివరామిరఎడ్డి, జెవివి మండల ఉపాధ్యక్షులు కె.వేణుగోపాల్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న ముఖ్యమత్రి చంద్రబాబునాయుడు

### నాయిబ్రాహ్మణుల సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వుప్పుటూరి



**కావలిరూరల్, ఆగష్టు7, ప్రభాతవార్త:** ఇచ్చినమాట ప్రకారం నాయిబ్రాహ్మణులకు మరో హామీని నెరవేర్చడంపై నాయిబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర టిడిపి బిసిసెల్ అదికారప్రతినిది ఉప్పుటూరి బాలగుంస్వామి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపి అనంతరం హర్షవ్యక్తంచేశారు. ఈసందర్భంగ ఉప్పుటూరి గురువారం మాట్లాడారు. గడచిన ఎన్నికల్లో నాయిబ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉచిత విద్యుత్‌ను 200యూనిట్లు అందిస్తానని హామీఇచ్చిన విషయాన్ని మంత్రిగుర్తుచేయగ ఇచ్చిన మాటకు కట్టుబడుతు సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో నిర్వహించిన కేబినెట్ భేటీలో నాయిబ్రాహ్మనులందరికి ఉచిత విద్యుత్‌ను 150యూనిట్లనుంచి 200యూనిట్లకు పెంచుతు మంత్రివర్గ సభ్యులు ఆమోదం తెలిపారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగ కేటగిరి టు సర్వీస్‌కింద 40,808 సెలూన్‌షాపులు గుర్తింపు పొందాయని తెలిపారు. ఈషాపులన్నింటికి నెలకు 200యూనిట్లమేర ఉచితవిద్యుత్‌ను అందించనున్నట్లు వెల్లడించారని తెలిపారు. నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మంత్రి సవితకు ఈసందర్భంగ దన్యవాదాలు తెలిపారు. దేవాలయాల్లో పనిచేసె నాయిబ్రాహ్మణులకు ఇచ్చే గౌరవవేతనం 20వేల రూపాయలనుంచి 25వేల రూపాయలు పెంచినందుకు సంతోషంగ వుందని అన్నారు. నాయిబ్రాహ్మణులను అన్ని రంగాలలో అభివృద్ధిచేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలియజేశాడు. నేడు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగ నాయిబ్రాహ్మణ సోదరులందరు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషే కాలు చేసి అభినందనలు తెలపాలని పిలుపునిచ్చారు.

## మహిళల ఉచితబస్ ప్రయాణ పదకానికి పటిష్ట ఏర్పాట్లు



**కావలిరూరల్, ఆగష్టు7, ప్రభాతవార్త :** ఆగష్టు 15న ప్రారంబించే మహిళలకు ఉచితబస్ ప్రయాణానికి ఘనంగా స్వాగతం పలకాలని డిప్యూటిచీఫ్ ట్రాపిక్ మేనేజర్ ఆర్ రమేష్ తెలిపాడు. కావలి ఆర్‌టిసి డిపోను ఆర్ రమేష్ శుక్రవారం సందర్శించి డ్రైవర్లు, కండక్టర్, మెకానికల్ సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగ సిబ్బంది నుద్దేశించి మాట్లాడారు. ఉమెన్‌ఫ్రీ ట్రావెల్ స్కీమ్‌ను విజయవంతం అయ్యేవిదంగ మనందరం కృషిచేయాలన్నారు. ఈయొక్క పదకం విజయవంతం అవ్వాలంటే డ్రైవర్‌లు, కండక్టర్‌లు మరియు మెకానిక్‌లయొక్క పాత్ర ముఖ్యమని తెలిపారు. మహిళల ఉచితప్రయాణం ప్రారంభమయ్యాక సర్వీస్ కండక్టర్, డ్రైవర్‌లు ప్రయాణికులతో సానుకూలంగ స్పందించాలని ఎటువంటి ఫిర్యాదులు లేకుండ చూడాలని అన్నారు. మొకానిక్‌లు బస్‌లయొక్క లోపాలను గమనించి బస్‌లను మంచి కండీషన్‌తో సర్వీస్‌లకు అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు డిపో అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బస్‌స్టాండ్‌ను పరిశీలించి ప్రస్తుతం వున్న లైటింగ్ బోర్డుల స్థానంలో కొత్తబోర్డులను ఏర్పాటుచేసి మహిళలు సులభంగ వారు ఎక్కవలసిన బస్ ఆగే ఫ్లాట్‌పారం గుర్తించేవిదంగ సిద్దంచేయాలని కోరారు. బస్‌స్టాండులో అన్ని వసతులు సమకూర్చాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ అమలు చేస్తున్న ఈపదకం విజయవంతానికి డిపోమేనేజర్, సూపర్‌వైజర్‌లు కృషిచేయాలని డిప్యూటి సిటిఎం ఆర్ రమేష్ సూసించారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజర్ డి ఆదినారాయణ, అసిస్టెంట్ మేనేజర్ ఎం కల్పనారెడ్డి, అసిస్టెంట్ ఇన్‌జనీర్(మెకానికల్), ఎస్‌కె ఖాజామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం



**కావలిరూరల్, ఆగష్టు7, ప్రభాతవార్త:** తల్లిపాలు అమృతంతో సమానమని కావలి డివిజన్ లింగనిర్ధారణ నిషేద కమిటి సభ్యులు ఎం మాలకొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరిగిరిజన కాలనీలోని అంగన్‌వాడి కేంద్ర ఆద్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఎం మాలకొండారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సమతు ల్యమైన అదనపు ఆహారం తీసుకొని గర్భవతులు ఆరోగ్యంగ ఎదగాలని తెలిపారు. గర్భవతులు బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలను బిడ్డకు పట్టించాలని తద్వార వ్యాదినిరోదకశక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగ ఎదుగుతాడని తెలిపాడు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సుబాషిణి మాట్లా డారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగ ఎదగడానికి తల్లి జన్మనిచ్చిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు అలాగే తల్లిపాలను ఇవ్వడంద్వార బిడ్డలు ఆరోగ్యంగ ఎదిగి వ్యాదినిరోదకశక్తిపెంచుకొని ఆరోగ్యంగ ఎదుగుతారని అన్నారు. అందులో వున్న ప్రొటీన్లు, విటమిన్లు మాంశకృత్తులు, పాలను అదికంగ తీసుకొని బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడంద్వార తల్లి బిడ్డ ఆరోగ్యంగ వుంటారని వ్యాదులకు దూరంగ జీవిస్తారని తెలిపారు. గర్బవతులకు ఫ్రూట్స్, ఆకుకూరలు ప్రదర్శన నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త జివి శారధపాఠశాల ప్రదానోపాద్యాయుడు మురాజ్ మరియు తల్లులు గర్బవతులు పాల్గొన్నారు.

## వీఆర్ హైస్కూల్‌లో పేద విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్స్ కేటాయించిన మంత్రి నారాయణ

మొదటి పేజీ తరువాయి

కపాటి పాలెం చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న పేద పిల్లలకు అడ్మిషన్స్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు నేను చెప్పిన ప్రాంతాలన్నీ ఏ పార్టీకి కంచుకోటో చంద్రశేఖర్‌రెడ్డికి తెలుసో తెలీదో లేదంటే తెలియక మాట్లాడారో నాకైతే తెలియదు అన్నారు. ఇవన్నీ నేను చెప్పిన మాటలు కాదు. ఆయన చూపించిన కాపీలే అని ఈ సందర్భంగా మీడియా మిత్రులకు, నెల్లూరు నగర ప్రజలకు తెలియజేస్తున్నానన్నారు. బహుశా 16వ డివిజన్లో ఉంటున్నటువంటి ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి గుర్రాల మడుగు సంగం ప్రాంతంలో కూడా పేద పిల్లలకు అడ్మిషన్స్ ఇవ్వడం జరిగింది. బహుశా ఇది చంద్రశేఖర్‌రెడ్డికి తెలియకపోవచ్చు. వీఆర్ హైస్కూల్ ప్రారంభమయి ఎన్ని రోజులైంది సంబంధం లేని వ్యక్తులు కూడా స్కూల్‌ని చూసి ఆశ్చర్యపోయి మంత్రి నారాయణని అభినందించారు. మంత్రి నారాయణ అమరావతి రాజధాని పనులలో బిజీగా ఉన్నప్పటికి తన కుమార్తె షరిణికి పూర్తి బాధ్యతలు అప్పగించి అధికారులందరితో సమన్వయం చేసుకొని బ్రహ్మాండంగా స్కూల్‌ను అభివృద్ధి చేస్తే అభినందించాల్సింది పోయి ఇలా అక్కసు కక్కడం సమంజసం కాదు చంద్రశేఖర్‌రెడ్డి. టీచర్లు లేరు అని చెప్పి మాట్లాడారు గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోగత ఐదు సంవత్సరాలుగా పాఠశాలల్లో టీచర్లు పూర్తిగా ఉన్నారా లేదా అని టీచర్స్ ఎమ్మెల్సీ అయినటువంటి చంద్రశేఖర్‌రెడ్డికి బహుశా తెలుసో తెలిదో నాకైతే తెలియదు అన్నారు. టీచర్ల నియామకాలు పూర్తయ్యే లోపు సచివాలయంలో ఉన్నటువంటి సిబ్బంది బీఈడీలు చేసి ఉన్నతమైనటువంటి చదువులు చదువుకున్న వారి చేత పిల్లలకు పాఠాలు చెప్పిస్తే తప్పు ఎలా అవుతుందో మాకైతే అర్థం కావట్లేదు. చంద్రశేఖర్‌రెడ్డికి తెలిసో తెలియదో గత ప్రభుత్వ హయాంలో విద్యా వాలంటీర్లను పెట్టి కేవలం వారికి పది వేల రూపాయల జీతభత్యాలు ఇచ్చి పాఠశాలలో పాఠాలు చెప్పిన రోజులు ఉన్నాయి. అకాడమిక్ ఇయర్ స్టార్ట్ అవుతుంది వీఆర్ హైస్కూల్‌ను తొందరగా ప్రారంభిస్తే ఇది నేరం ఎలా ఉంటుందో తప్పెలా అవుతుందో నాకైతే అర్థం కావట్లా. వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చి దిద్దటమే కాకుండా మంత్రి నారాయణ తన సొంత నిధులతో కోటి రూపాయలు వెచ్చించి చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు సైకిళ్లను ఇచ్చిన గొప్ప నాయకుడు మంత్రి నారాయణ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు. వీఆర్ హైస్కూల్లో ఇచ్చినటువంటి పుస్తకాలు దేశ వ్యాప్తంగా నారాయణ విద్యా సంస్థల్లో ఇచ్చే పుస్తకాలని వీఆర్ హైస్కూల్లో ఉచితంగా ఇస్తే దాని మీద కూడా కామెంట్ చేస్తున్నారంటే ఇంతకంటే మరొకటి దుర్మార్గం లేదని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డికి ఒకటే తెలియజేస్తున్న వీఆర్ హైస్కూల్ గురించి ఇలాంటి కామెంట్స్ చేయడం మంచి పద్ధతి కాదని దయచేసి దానిని మానుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న అన్నారు.

## విజయ దుర్గా పిఠంలో ఐదు వేల మంది ముత్తైదువలతో లక్ష కుంకుమార్చన



**కావలిరూరల్, ఆగష్టు7 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలంలోని చింతలపాలెంలో వున్న శ్రీ విజయ దుర్గా ఆస్థాన పీఠం 33వ వార్షికోత్సవం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం లక్ష కుంకుమార్చన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ విజయ దుర్గా పీఠాధిపతి పత్రివీర బ్రహ్మయ్య స్వామి తెలిపారు. ఈ లక్ష కుంకుమార్చన కార్యక్రమం ఉదయం 7.30 నుండి 5 వేల మంది మహిళలు బంగారు యంత్రంపై పూజలు చేస్తారని తెలియచేశారు. అనంతరం భక్తులకు పసుపు, కుంకుమ, పూలు, గాజులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పత్రి వీర బ్రహ్మయ్య స్వామి తెలిపారు.

## సచివాలయ సిబ్బందికి సన్మాన కార్యక్రమం



**కలిగిరి, ఆగష్టు 7, ప్రభాతవార్త;** విదినిర్వాహణలో తమ విదులను సక్రమంగా నిర్వహించి ప్రజల మనస్సులు గెలుసుకున్న సచివాలయ సిబ్బందిని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించిన సంఘటన కలిగిరి మండలం వెలుగపాడు సచివాలయంలో జరిగింది. మండలంలోని వెలగపాడు, కావలి ముస్తాపురం సచివాలయాలకు చెందిన సచివాలయ సిబ్బంది ఇక్కడ పనిచేసినన్ని రోజులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజలు వచ్చిన సమస్యలను తీరుస్తూ అందరి చేత మన్ననలు పొందారు. ఉద్యోగ భాద్యతలో భాగంగా ఈరెండు సచివాలయాల సిబ్బంది ఇటీవల ఇతర ప్రాంతాలకు బదిలీయై వెళ్లిపోయారు. ఈ క్రమంలో గురువారం కావలిముస్తాపురం, వెలగపాడు సచివాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం జరిగింది. ఈరెండు పంచాయితీల ప్రజలు, ప్రజా ప్రతినిధులు సచివాలయాల ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తీరుస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యమంలో కావలి ముస్తాపురం సర్పంచి పోలవరపు సుబ్బానాయుడు, వెలగపాడు సర్పంచి దేవరబోయిన వెంకట సుబ్బయ్య, యంపిటిసి సబ్యులుగాలి రమణయ్య, యంపిడిఓ కార్యాలయాధికారి శ్రీవావాస ధీక్షితులు, పంచాయితీ కార్యదర్శి తనూజ, సచివాలయాల శిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాతిపల్లిలో లేగ దూడల అందాల పోటీలు



**సంక్రాంతిపల్లి(రాపూరు), ఆగష్టు7 ప్రభాతవార్త :** మండలంలోని సంక్రాంతిపల్లి పశువైద్యం కేంద్రంలో గురువారం లేగ దూడల అందాల పోటీలను నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఎగ్జిక్యూటీవ్ ఆఫిసర్ డా.శ్రీనివాస రావు, రాపూరు సొసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, రాపూరు ప్రాంతియ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ అనీల్ కుమార్, పెనుబర్తి, సంక్రాంతిపల్లి పశువైద్యాధికారులు డాక్టర్ బోడ్డు ప్రసాద్, డాక్టర్ సుప్రజ, డాక్లర్ రాజేశ్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో కృతిమ గర్భాదారణ ద్వారా పుట్టిన లేగ దూడలను మరియు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పుట్టిన లేగ దూడలకు అందాల ప్రదర్శన నిర్వహించారు. కృతిమ గర్భాధారణ అవశ్యకతను పాడి రైతులకు వివరించారు. తదుపరి మేలు జాతి దూడలను కలిగిన రైతులకు బహుమతులు, దూడలు కాల్షియం టానిక్ మరియు నట్టల నివారణా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు మాత్రమే కాదు తల్లులకుకూడ ఆరోగ్యమే



**జలదంకి, ఆగష్టు7, ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డలకు మాత్రమే కాదు తల్లులకు కూడ ఎంతో ఆరోగ్యదాయకమని ఐసిడిఎస్ వింజమూరు ప్రాజెక్ట్ జలదంకి సెక్టార్ సూపర్‌వైజర్ సుహాసిని తెలిపారు. ప్రపంచ తల్లిపాల ఆరోత్సవాలు ఆగష్టు మెదటి వారంలో నిర్వహించే క్రమంలో జలదంకి మండలంలో ఈఏడుకోజులు వేడుకగ జరిగాయి. ముగింపు వేడుకలు స్థానిక ఎస్‌టి అంగన్‌వాడి కేంద్రంలో చేపట్టారు. దీనికి ముఖ్యఅతిదిగ హాజరైన సూపర్‌వూజర్ సుహాసిని తల్లులకు విలువూన సూచనలు సలహాలు ఇచ్చారు. తల్లిపాల వలన ఇన్‌ఫెక్షన్‌లు, డయేరియ, వాంతులు వంటివి దరిచేరవని చెప్పారుఅలాగే పిల్లలకు ఊబకాయం ఇతర అనారోగ్య సమస్యల ముప్పుకూడ తగ్గుతుందని వివరించారు. తల్లికి అండాశయ కాన్సర్ ,బ్రెస్ట్ కాన్సర్ సమస్యలు వుండవని వివరించారు. జలదంకి ప్రాదమిక ఆరోగ్యకేంద్ర డిప్యూటి హెచ్ఇఒ హరిప్రసాద్ మాట్లాడుతు ఒకప్పుడు అందరు తల్లిపాలు త్రాగినవారేనని మారిన పరిస్తితులలో తల్లిపాలు శిశువులకు ఇవ్వడం గగనమౌతుందని అన్నారు. ఫలితంగ నవజాత శిశుమరణాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. శిశువు జీవితంలో మొదటి కొన్ని నెలల్లో తల్లిపాలే వారి పోషక అవసరాలన్నింటికి ప్రాదమిక వనరుగ వుండేవన్నారు. ఎందుకంటే తల్లిపాలలో 87శాతం నీరు, 7శాతం కార్బోహైడ్రేడ్, 4శాతం లిపిడ్, మరియు 1శాతం ప్రొటీన్ విటమిన్లు ఇతర ఖనిజాలు వుంటాయని తెలియజేశారు. అంతేకాకుండ తల్లిపాలు దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాదులనుండి రక్షణకల్పిస్తాయని పేర్కొన్నారు. కావున తల్లిపల విశిష్టతను తెలుసుకొని తల్లులు వేరే ఆలోచన లేకుండ శిశువులకు పాలుపట్టించాలన్నారు. అనంతరం పలువురు గర్బవతులకు శ్రీమంతతాలు చేశారు. అక్షింతలు వేసి దీవించారు. ఈకార్యక్రమంలో సెక్టార్ పరిదిలోని కార్య కర్తలతోపాటు తల్లులు పాఠశాల ఉపాధ్యాయురాలు మధుప్రియ, ఎంఎస్‌కె అజిత, ఎఎన్‌ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నూతన భవనాల పనులు పూర్తి చేయాలి



**ఉదయగిరి, ఆగష్టు 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.వెంకట సుబ్బయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు నూతన భవనాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ఆగష్టు 13 లోపల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నూతన భవనాల పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండా వందనం కూడా నూతన భవనాల వద్ద జరిగే విధంగా చూడాలని ఆగష్టు 15 నుండి తరగతులు కూడా నూతన భవనాలలో జరగాలని మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులుకి తెలియజేశారు. అదే విధంగా ఎస్‌ఆర్‌కేవీఎం కిట్స్ అథెంటిఫికేషన్ నూటికి నూరుశాతం పూర్తి చేయాలని ఎస్‌ఆర్‌కేవీఎం కిడ్స్ కావాల్సిన ఎడల తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.

## కోలహలంగా బిసి బాలుర హాస్టల్స్‌లో ప్రెషర్స్‌డే




**బుచ్చి ఆగష్టు 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం లోని బిసి బాలుర హాస్టల్ -1, బిసి బాలుర హాస్టల్ -2లో వార్డన్ రమణయ్య నేతృత్వంలో విద్యార్థులకు ప్రెషర్స్ డే నిర్వహించారు. విద్యార్థులందరికి స్వీటు,హాట్,చిక్కి, ఉప్మా పెట్టి విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. రెండు హాస్టల్స్‌లో సుమారు 50 మంది కొత్త విద్యార్థులు చేరినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం విద్యార్థులకు ప్రత్యేకంగా మెను ఇస్తుందని,అలాగే వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు హాస్టల్స్‌లో చేరుతున్నారని ఆయన తెలిపారు. నూతనంగా హాస్టల్‌లో చేరిన విద్యార్థులు వార్డన్ రమణయ్యకు పూల బొక్కేను అందజేశారు. ఈకార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు



**కలువాయి ఆగష్టు 7 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు 4 రోజులు పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీత్రిధండిరామానుజ చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనాలతో ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి ఆద్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించగా గురువారం వేద దివ్య ప్రబంధ నారాయణాలు మహాకుంబారాదణ,శాంతి హోమాలు , ప్రాయచిత్తహోమాలు మహాపూర్ణాహుతి నిర్వహించారు. అదే విధంగా వేడుకగా ఉత్సవ మూర్తులకు పాలు పెరుగు,తేనే చందనం కొబ్బరి జలం సుగంధ ద్రవ్యాలతో అభిషేకిం చారు. వేదపండితులు,వేద సూక్తాలను పఠించారు. అనంతరం స్వామి వారి కోనేటి నందు చక్రస్నానం నిర్వహించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతసౌచం,మృత సౌచం, వంటి సమయాలలో తెలిసి తెలియక భక్తులు ఆలయ సిబ్బంది చేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఈ పవిత్రోత్సవాలను నిర్వహించడం జరిగిందని నరసయ్యస్వామి తెలిపారు. స్వామి అమ్మవార్లను ఆలయ ప్రాంగణంలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఈకార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు బివి రామానుజాచార్యులు,శిష్య బృందం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని ఈ పవిత్రోత్సవాలను తిలకించారు.ఆలయ ప్రధానార్చకులు అజయ్‌బానుస్వామి, కార్యనిర్వాహకులు, కె జాహ్నవి, కె.పవన్ కళ్యాణ్,ఏ జశ్వంత్ పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో కలువాయి జడ్‌పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,ఉభయకర్తలు స్వామి వారి భక్త బృందం, స్వామి వారి సేవలో తరించారు.

## ఆహార పదార్థాలపై తనిఖీలు చేపట్టాలి



**కావలిరూరల్,ఆగష్టు7,ప్రభాతవార్త:** జిల్లా మరియు రెవెన్యూ డివిజన్ స్థాయిల్లో రోజురోజుకు ఆహార పదార్థాలు నాసిరకం,కల్తి,నాణ్యత కొరవడి ప్రజల ఆరోగ్యం దెబ్బతినే విదింగ తయారౌతున్నాయని జిల్లా ఎస్‌సి.ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు ఐ సాయిప్రసాద్ తెలిపాడు.ఈసందర్భంగ గురువారం ఆయన మాట్లాడారు.ఆహార పదార్థాలపై తగిన చర్యలు తీసుకోవాలనిఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు,శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు,మున్సిపల్ కమీషనర్‌లు మరియు డివిజన్ స్థాయి అదికారులను కోరుతున్నామన్నారు.తద్వార విక్రయదారులు నాణ్యతాప్రమాణాలు పాటించి,శుబ్రతను పాటించి మంచి ఆహార పదార్థాలు తినడంవలన కొనుగోలుదారులు ఆహారప్రియులు ఆరోగ్యంగ వుంటారని అన్నారు.వ్యాధులకు దూరంగ వుంటారని వివరించారు.

## చిరు ధాన్యాలపై చిన్నారులు దృష్టి పెట్టేలా చర్యలు




**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి ప్రతి చిన్నారికి చిరుధాన్యాల వంటకాలు తినేలా తల్లులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ సుజాతరెడ్డి తెలిపారు. కోవూరులోని సంఘమిత్రకార్యాలయ సమావేశ మందిరంలో గురువారం డీఆర్‌డీఏ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిరు ధాన్యాల ఆధారిత పోషణ, దీంతో పాటు వంటలపై శిక్షణ కార్యక్రమాన్ని పొదుపు మహిళలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం చిరుధాన్యాలు అనేవి అంతరించిపోకుండా వాటి ఆవశ్యకతను పెంచి వాటిలో ఉండే పోషకాలను ప్రతి ఒక్కరికీ తెలియజేసేలా పొదుపు మహిళలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల్లో బలవర్థకమైన పోషక పదార్థాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని వాటిపై పొదుపు మహిళలు దృష్టి పెట్టి పిల్లలకు ఎక్కువగా చిరుధాన్యాల వంటకాలను అందిచాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీవో ప్రసాద్, డీపీఎం లైవ్‌లీ హుడ్ మధుసూదన్‌రావు, స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య, ఏపీఎంలు నాగేంద్ర ప్రసాద్, సీసీలు రాజశేఖర్, రాము, శోభ, సునీల్, దుర్గా శ్రీనివాస్, సుబ్బరాజులు పలు సూచనలు చేశారు.

## శ్రీహరికోట అభివృద్ధికి కేంద్ర సహకారం అవసరం



**కావలిరూరల్,ఆగష్టు7ప్రభాతవార్త :** భవిష్యత్ భారత అంతరిక్ష విప్లవానికి శ్రీహరికోట కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర సహకారం అవసరమని రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు తెలిపారు. రాజ్యసభలో జీరో అవర్‌లో బీదా మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీస్ ధావన్ స్పేస్ సెంటర్‌ను కేంద్రంగా చేసుకొని భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుకుగా పనిచేస్తోందని, స్పేస్ పాలసీ 4.0 ద్వారా రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నదని వెల్లడించారు. శ్రీహరికోటలో 14,500 హెక్టార్ల విస్తీర్ణంలో భములు వుండగా ఇవి పూర్తిగా వినియోగించని స్థితిలో వున్నాయని, ఈ ప్రాంతం భౌగోళికంగా రాకెట్ లాంచింగ్‌కు అనుకూలంగా వుందని పేర్కోన్నారు. రాష్టంలో ఇప్పటికే మాంబట్టు, శ్రీసిటి, మేనకూరు, నాయుడుపేటలలో సెజ్‌లు ఏర్పాటు చేసి స్పేస్ పార్కులకు అనుకూల మౌళిక సదుపాయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని యంపీ బీదా మస్తాన్ రావు యాదవ్ తెలిపారు.లేపాక్షి స్పేస్ సిటీ 500 ఎకరాలు, తిరుపతి స్పేస్ సిటి 2600 ఎకరాలు స్థాపన ద్వారా శాటిలైట్ అసెంబ్లీ లాజస్టిక్సుకు కేంద్రంగా మార్చె ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఐఐటి శ్రీసిటి, ఐఐటి తిరుపతితో కలసి విద్యార్థులకు స్పేస్ టెక్ శిక్షణను అందించేందుకు ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కృసి చేస్తుందని యంపి చెప్పారు. భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ శ్రీహరికోట భూమిని మరింత ఉపయోగిస్తూ శాటిలైట్ అసెంబ్లీ హబ్‌లు, ప్రయోగ కేంద్రాలు, స్పేస్ సిటీల ఏర్పాటు చేయాలని యంపీ బీదా మస్తాన్ రావు యాదవ్ రాజ్యసభలో కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత అంతరిక్ష అభివృద్ధికి కేంద్ర బిందుబుగా గుర్తించాలని , ఇందువల్ల రాష్ట యువతకు ఉపాధి, దేశానికి పురోగతి చేకూరుతుందని ఆయన తెలిపారు.

## తడిచెత్త పొడిచెత్త రూపంలో అందజేయాలి



**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** ప్రజలు తమ చెత్తాచెదారాలను ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి చెత్త, పొడి చెత్త రూపంలో అందజేయాలని డీఎల్‌పీవో డాక్టర్ పుట్టా రమణయ్య అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో గురువారం ఆయన ఐవీఆర్‌ఎస్ సర్వేలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు తమ ఇంట్లోని చెత్తను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీ ఇంటికి చెతనత కోసం వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు వేరువేరుగా అందజేయాలన్నారు. వీటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులను తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సలీమ్ , తదితరులు ఉన్నారు.

## బిసి బాలికల హాస్టల్‌లో ప్రెషర్స్‌డే వేడుకలు



**సంగం ఆగష్టు 7 ప్రభాతవార్త :** మండలంకేంద్రమైన సంగంలోని బిసి బాలికల హాస్టల్‌లో ప్రెషర్స్‌డే వేడుకలు సంక్షేమాధికారిణి మల్లేశ్వరమ్మ ఘనంగా నిర్వహించారు.30 మంది కొత్త విద్యార్థులు చేరినట్లు ఆమె తెలిపారు.విద్యార్థులందరికి స్వీట్సు,డ్రింక్స్ అందజేశారు,చిన్నారుల చేత ప్రత్యేకంగా డాన్స్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులలో హాస్టల్‌పైన ఆసక్తి పెరిగేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేకంగా మెను ఏర్పాటు చేస్తుందని దీనిని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని పిల్లల్ని హాస్టల్స్‌లో చేర్పించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు లో నుంచి జారిపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట ఆగష్టు 7 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి అల్లూరు రోడ్డు రైల్వే స్టేషన్ మధ్య కేఎమ్ నెం:201/68 పోస్టుల మధ్య దిగువ లైన్ లో వెళుతున్న గుర్తుతెలియని రైలు బండి నుండి సుమారు 35 40 సంవత్సరంల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి జారిపడి నందున కలిగిన రక్త గాయములతో మరణించారని రైల్వే పోలీసులు తెలిపారు.మృతిచెందిన వ్యక్తి బులుగు తెలుపు రంగులతో కూడిన చెక్స్ డిజైన్ నిండు చేతుల చొక్కా, నలుపు రంగు షార్ట్ ధరించి ఉన్నాడని సదరు వ్యక్తి కుడి చేతి పై లవ్ సింబల్ తో కూడిన టాటూ మార్కు మరియు ఐ లవ్ యు అను టాటూ మార్కు ఉందన్నారు. ఈ కేసును రైల్వే హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది



**వింజమూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు అమృతంలాగా ఉంటాయని విశ్రాంత డీఎంఅండ్‌హెచ్‌ఓ కే.మాశిలామణి పేర్కొన్నారు. గురువారం స్థానిక మా శిలామణి వైద్యశాల నందు తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీటీసీ సభ్యురాలు హైమావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యశాల వైద్యాధికారి కే.మాశిలామణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డ యొక్క ఆయుష్ ప్రమాణాన్ని పెంచుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లికి క్షేమంగా ఉంటుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపల ముర్రుపాలు ఇవ్వాలన్నారు. ఆ పాలలో అనేక పోషక పదార్థాలు విటమిన్లు పుష్కలంగా ఉంటాయన్నారు. దాంతో బిడ్డ ఆరోగ్యం అంతగా పెరుగుతారని తెలిపారు. ఆరు నెలల నుండి బిడ్డ తగినంత సమయం దాకా పాలు ఇవ్వాలన్నారు. డయేరియా తదితర వ్యాధులు రాకుండా తల్లిపాలు కాపాడుతాయి అన్నారు. అలాగే క్షయ క్యాన్సర్ కుష్టు హెచ్‌ఐవీ తదితర వ్యాధులు ఉన్న తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వకూడదని తెలిపారు. అలాంటి బిడ్డలకు పాలను అందించేందుకు తల్లిపాల బ్యాంకును ఏర్పాటు చేశారన్నారు. ఆ బ్యాంకులు కాకినాడ విజయవాడ, తిరుపతి లలో ఉన్నాయని తెలిపారు. తల్లులు 450 మిల్లీ మీటర్ల నుండి 750 మిల్లీ లీటర్ల వరకు తమ బిడ్డలకు ఉంచుకొని మిగిలిన పాలను తల్లిపాల బ్యాంకుకు అందజేస్తారన్నారు. ఈ బ్యాంకు ద్వారా నెల తక్కువ పిల్లలు బరువు తక్కువ ఉన్న పిల్లలకు అందిస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పిస్తే ఆ ప్రాంతం ఆ మండలం జిల్లా రాష్ట్ర దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిధి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వడానికి బదులుగా డబ్బా పాలు పట్టిస్తున్నారని దీని వల్ల బిడ్డ పోషకాహార లోపం కలిగి అనారోగ్యానికి గురవుతున్నారు కావున తల్లులు అపోహలు వీడి తమ బిడ్డలకు తల్లిపాలు వీలైనంత సమయం వరకు ఇవ్వాలన్నారు. దీంతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఎదుగుతారని సక్రమ ప్రవర్తనతో మెలుగుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల చైర్మన్ నిర్మలాదేవి, డాక్టర్ ప్రశాంత్, స్నేహ దీన సుజీత్, హెప్సిబా , శాంతి, ప్రేమలీల, మల్లిఖార్జున విల్సన్, తిరుమలేశు, కృష్ణ, జయరాజ్, విజయ్ తల్లులు రోగులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం




**కొడవలూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ భూములు ఉంటే అధికారుల అనుమతులు లేకుండా అక్రమిస్తే సంబంధిత అధికారులకు తెలియపరిచి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. తపా తోపు గిరిజన కాలనీ వాసులు స్మశాన వాటిక స్థలం కావాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం కు గురువారం చేరుకొని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎన్నో ఏళ్ల నుండి మలిదేవి కట్టపై చనిపోయిన వారిని పూడుచుకుంటున్నాము కాబట్టి గిరిజనులపై దయవుంచి స్మశాన వాటికు స్థలం గుర్తించి ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారికి తెలియపరచి, అలాగే ఇరిగేషన్ అధికారులకు తెలిపి పూర్తి నివేదికపై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

## సోలార్ విద్యుత్‌తో ఆర్థిక ఆదా : డిఇటి బాలచందర్



**ఆత్మకూరు, ఆగష్టు7,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సూర్యఘర్ కేంద్ర ప్రభుత్వ పథకమైన సోలార్ విద్యుత్‌తో విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ బిల్లుల ఆదాపై అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈపథకం ద్వారా సబ్సిడీతో సోలార్ విద్యుత్ ప్లాంటేషన్‌ఏర్పాటు చేసుకొని దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడం వాటిని వినియోగించి విద్యుత్ బిల్లుల ఆదా చేసుకోవడం ఎలా అనే విషయాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయ డిఇటి కె.బాలచంద్ర, ఆత్మకూరు డివిజనల్ డిఇ భాను నాయక్, ఎడి ఈ చిన్నస్వామినాయక్, విద్యుత్ శాఖ కలిగిరి ప్రాంత డిఇ కృష్ణమోహన్, పట్టణ ఎఇ జమీలాబేగం, ఇతర మండలాల జెఇలు, పట్టణ విద్యుత్‌శాఖ కార్యాలయ సిబ్బంది , సోలార్ ఉత్పత్తి ప్లాంటేషన్ నిర్వాహకులైన గ్రీన్‌ఎనర్జీ సోలార్ సిస్టం ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పి.మధు, వారి సిబ్బంది చైతన్య, రసూల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు




**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కాకుండా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై ప్రతిరోజూ అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలని ఇన్‌చార్జి సీడీపీవో ఉమా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని జంగం వీధి అంగన్‌వాడీ కేంద్రం, శాంతినగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ముగింపు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో ఉండే పోషకాలు బిడ్డలను ఆరోగ్యవంతులుగా చేయడమే కాకుండా వారిలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భవతిగా ఉన్నప్పుడే బలవర్థకమైన పౌష్టికాహారం గుడ్లు, చేపలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రజిత, ఆయాలు ఉన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం సూపర్‌వైజర్ పద్మావతి



**బుచ్చి ఆగష్టు 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల సెక్టార్‌పరిధిలోని చెల్లాయపాలెం విపి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకి ముర్రుపాలు తాగిస్తే అది బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తుందని ఆమె తెలిపారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అని అన్నారు. బిడ్డకు పాలు ఇస్తే రొమ్ము క్యాన్సర్,గర్భస్తు వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు.డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దుఅని తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వారి కుటుంబసభ్యులకు వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వి.ప్రభావతి, టి.భారతి, కె.కామేశ్వరీ, పి.మాధురి, పి లలితమ్మ, జి.అనిత,ఆశావర్కర్ ఎస్.నాగమణి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**బుచ్చి ఆగష్టు 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని బుచ్చి సెక్టార్ లోని కనిసిరిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు చివరి రోజు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ పద్మావతి తల్లి పాల గురించి పూర్తి స్థాయిలో వివరించారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు. బిడ్డకు ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తినిస్తాయని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో కనిసిరిపాలెం సెంటర్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు ఏసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరీ, ప్రమీలా, రాజమ్మ, హాబీబు నీసా, సలోమి, రాజేశ్వరీ, పార్వతి, మాధవి,సునీత, ఆశాకార్యకర్తలు, ఎన్ వాణి, జి.వెంక ^మ్మ, పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్




**వింజమూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జూన్ 15 నుండి ఆగష్టు 15 వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వింజమూరు గ్రామం నందు ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ క్యాక్రమం కొంకల రామచంద్రారెడ్డి పొలంలో ఉద్యానవాఖ, త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఉద్యాన అధికారి ఎంవీ సుబ్బారెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో పాటు ఇతర ఉద్యాన పంటల సాగు గురించి కూడా వివరించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా దేశీయంగా వంట నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి ఇది దోహపదుడుతుందని చెప్పారు. సాంప్రదాయ పంటల సాగులో రైతులు చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలు, మార్కెటింగ్ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎన్నో కష్టాలు పడినా ఆదాయం మాత్రం అంతంతమాత్రంగానే ఉంటుంది. ఈ నేపధ్యంలో చాలా మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ మార్గంలో ఆయిల్ పామ్ సాగు వారికి ఆశాకిరణంగా మారుతోంది. మన దేశం ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించినప్పటికి, వంట నూనెల విషయంలో మాత్రం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోంది. అంతర్జాతీయ పరిణామాల వల్ల వంట నూనెల ధరలు తరచూ హెచ్చు తగ్గులకు లోనవుతుండటంతో భారత ప్రభుత్వం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ అనే పథకాన్ని ప్రారంభించి వంట నూనె పంటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో ఆయిల్ పామ్ పంటకు ముఖ్య స్థానం కల్పించింది. ఈ కార్యక్రమం కింద, ఈ ఆర్థిక సంవత్సరానికి మన జిల్లాలో 1400 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రాష్ట ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారికి 1100 హెక్టార్లు అలాగే అమ్మ పామ్ ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారికి 300 హెక్టార్లు లక్ష్యంగా కేటాయించారు. ఈ మెగా ప్లాంటేషన్ లో భాగంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 128.00 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. **ఆయిల్ పామ్ సాగు వివరాలు:** ఆయిల్ పామ్‌ను ఎకరాకు 57 మొక్కల చొప్పున ట్రైయాంగిల్ పద్ధతిలో లేదా 50 మొక్కలను 9 9 మీటర్ల చతురస్రాకార పద్ధతిలో నాటవచ్చని తెలిపారు. భూసారం, యాజమాన్య పద్ధతులు, మొక్కల ఎదుగుదల ఆధారంగా, నాల్గవ సంవత్సరంలో నుంచే దిగుబడి మొదలవుతుందని చెప్పారు. మొదటి కాపులో ఎకరాకు 3 నుండి 4 టన్నులు ఏడేళ్ళ వయస్సు ఉన్న తోటలకు 8 నుండి 10 టన్నుల దిగుబడి ఆశించవచ్చని వివరించారు. పామాయిల్ సాగుకు సంవత్సరానికి ఒక ఎకరాకు 35000-40000 వేలు ఖర్చవుతుంది. జులై నెలలో పామ్ ఆయిల్ ఎఫ్ ఎఫ్ బి దర టన్నుకు 17979 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. సరాసరి దిగుబడి 8 టన్నులు అనుకుంటే 143800రూపాయలు ఆదాయం వస్తుంది. ఖర్చులన్నీ పోగా ఎకరానికి 108800 నికర ఆదాయం పొందవచ్చు. **అంతర పంటలతో అదనపు ఆదాయం:** ఆయిల్ పామ్ సాగులో ప్రారంభ మూడు సంవత్సరాల్లో పత్తి, వేరుశనగ, కూరగాయాలు, పూల మొక్కలు, అపరాలు వంటి అంతర పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల అనంతరం ట్రైయాంగిల్ పద్ధతితో పోలిస్తే, చతురస్రాకార పద్ధతిలో కోకో అంతర పంటగా సాగు చేస్తే రెండు పంటల నుంచి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. **ప్రభుత్వ రాయితీలు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంపోర్టెడ్ ఆయిల్ పామ్ సాగు కోసం ఒక్కొక్కటి 193 రూపాయలు విలువ గల ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా రైతుకు ఇస్తున్నారు. అలానే ఎరువులు పురుగు మందులు, యాజమాన్య పద్ధతుల కోసం ఒక హెక్టారుకు ఒక సంవత్సరానికి 5250 చొప్పున మొక్క నాటిన సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల వరకు 21000 ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది. అలాగే అంతర పంటల సాగు కూడా సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. అంతే కాక, యాంత్రీకరణ, నీటి వసతికి సంబంధించి పరికరాలపై రూ.20వేలు నుండి రూ.1,50,000 వరకు రాయితీ అందించబడుతుందని తెలిపారు. **ఏపీఎంఐపీ సబ్సిడీ వివరాలు:** ఏడీహెచ్ అనురాధ మాట్లాడుతూ డ్రిప్ సిస్టమ్ పరికరాలపై 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ, 5-10 ఎకరాల మధ్య ఉన్న వారికి 70 శాతం 10 ఎకరాల పైబడి ఉన్న వారికి 50 శాతం సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. పామాయిల్ రైతులకు ప్రాధాన్యత కలిగిస్తూ త్వరితగతిన డ్రిప్ పరికరాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

**త్రీ ఎఫ్ కంపెనీ వినియోగదారుల సేవలు:** 3ఎఫ్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ ఏజీఎం సూర్య నారాయణ మాట్లాడుతూ జిల్లాలో 9 కలెక్షన్ పాయింట్‌లు ఏర్పాటు చేసి రైతుల నుంచి పామాయిల్ గెలవలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో కొత్తగా వింజమూరు ఎరువుల గోడౌన్ తో పాటు, నందిపాడు కలెక్షన్ పాయింట్‌తో పాటు ఎరువుల గోడౌన్ కూడా ఏర్పాటు చేసి 45 రోజుల పాటు వడ్డీ రహిత అప్పుగా ఎరువులు అందించనున్నట్లు చెప్పారు. **కొత్తపేట ఫ్యాక్టరీ పునఃప్రారంభం:** త్వరలో కలిగిరి మండలం కొత్తపేట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే నర్సరీ పరిశీలన సందర్భంగా రైతులకు నాణ్యమైన మొక్కలు వేగంగా అందించే విధంగా త్రీ ఎఫ్ కంపెనీ కార్యచరణను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, వింజమూరు మండల వ్యవసాయ అధికారి వాసు, వింజమూరు ఉద్యాన అధికారి షహీల్, ఆత్మకూరు ఉద్యాన అధికారి రాజశేఖర్, ఉదయగిరి ఉద్యాన అధికారి జయశ్రీ త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరాత్యా నేరం




**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెంటర్ పరిధిలోని వేగూరు రామాపుంర గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. తల్లిపాలు ఇస్తే రొమ్ము క్యాన్సర్ వచ్చే అపోహ ఉందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. సచివాలయ ఎంఎస్‌కే కళ్యాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. వివాహ వయస్సు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సూచించారు. అనంతరం గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ రాజేశ్వరి, ఎస్. వెంకటరమణమ్మ, ఆయాలు, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## చెన్నూరురోడ్డును పరిశీలించిన ఆర్డీఓ అనూషా



**బుచ్చి ఆగష్టు 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దగదర్తి - చెన్నూరు రోడ్డును నెల్లూరు ఆర్డీఓ నాగసంతోష్ అనూషా పరిశీలించారు. ఈరోడ్డు విషయంలో రైతులు కొన్ని అభ్యంతరాలు తెలియజేయడంతో ఆమె పరిశీలించి వారికి న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం తహసిల్దారు కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు తెలియజేయగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు,రెవిన్యూ సిబ్బంది పనితీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, సర్వేయర్ సోమశేఖర్, ఆర్ఐ శాంతి ప్రియ, విఆర్ఓ సుష్మా, రెవిన్యూ సిబ్బంది, రైతులున్నారు.

## పిడుగుపాటుకు మూగజీవాలు మృతి





**వింజమూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయితీ పరిధిలోని తక్కెళ్ళపాడు, జువ్విగుంట పాలెం గ్రామ రైతులకు చెందిన ఒక గేదె రెండు ఆవులు పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు భాదితులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి పిడుగు పడినట్లు వారు తెలిపారు. ఉదయాన్నే మేత కోసం పొలానికి తోలుకెళ్ళి మధ్యాహ్నం ఇంటికి తోలుకొని వచ్చి ఇంటి ముందు చెట్టుకు కట్టేసినట్లు వారు తెలిపారు. అలాగే జువ్విగుంటపాలెం సమీపంలోని వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో ఉన్న రెండు ఆవులు పిడుగుపాటు గురైనట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. తక్కెళ్ళపాడు కు చెందిన కాకి కన్నయ్యకు చెందిన గేదె సుమారు 80 వేల రూపాయలు విలువ చేసేదిగా ఉందని అది మృతి చెందడంతో జీవనాధారం కోల్పోయినట్లు బాధితులు వాపోయారు. అనుకోకుండా అప్పటికప్పుడు కురిసిన వర్షానికి నా గేదె బలైపోయిందని కన్నయ్య వాపోయాడు. ప్రభుత్వం పరిశీలించి ఆదుకొని జీవనాధారం కల్పించాల్సిందిగా కోరుకుంటున్నాడు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా అమలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా జరగాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారును ఆదేశించారు. గురువారం వార్తతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధర రైతులకు అందాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధర ధాన్యం పండించిన రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన బ్యాంక్ గ్యారంటీలను మిల్లర్లు సకాలంలో అందజేయాలన్నారు. పౌరసరఫరాల శాఖ, సరఫరాల సంస్థ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో ఎడగారులో వరిధాన్యం ఐదు లక్షల టన్నులు దిగుబడి రావచ్చని అంచనాలో ఉన్నట్టు జేసి కార్తీక్ అన్నారు...ధాన్యం కొనుగోలు సంబంధించి అధికారులు ,వ్యాపారులు ,రైస్ మిల్లర్ల సమన్వయం కోసం అవగాహనా కార్యక్రమం చేపట్టామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించామన్నారు.

## కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్ ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మొత్తం నలుగురికి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. పి. ఫాజిల్ ఖాన్, సన్ఆఫ్ దివంగత పి. షేకర్ల, మెసెంజర్, వ్యవసాయ శాఖ జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. అటవీ శాఖకు కేటాయించబడ్డారు, షైక్. సీరజ్ బాషా, సన్ఆఫ్ దివంగత ఫయాజ్ బాషా, రికార్డ్ అసిస్టెంట్, రెవెన్యూ శాఖ షరతులతో కూడిన ప్రాతిపదికన జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. రవాణా శాఖకు కేటాయించబడ్డారు. వి. పార్వతి, వైఫ్ ఆఫ్ దివంగత ఎం. నరసయ్య, పోలీస్ కానిస్టేబుల్ జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. రెవెన్యూ శాఖకు కేటాయించబడ్డారు. ఏ. హర్షిత, డాటర్ఆఫ్ దివంగత ఎ. రమేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, సిహెచ్‌సి, వైద్య శాఖ జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. సహకార శాఖకు కేటాయించబడ్డారు. ఈ కార్యక్రమంలో సాహెబ్‌తో పాటు ఏ ఓ విజయకుమార్ పాల్గొన్నారు.

## ఆటవిక రాజ్యంలో ఉన్నట్లుగా ఉంది : మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు, ఆగస్టు7,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో టిడిపి గూండాలు వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నాయకుడు వేల్పుల రాముపై నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నామని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓ శాసనమండలి సభ్యుడికి పోలీసుల నుండి కనీస రక్షణ లేకపోతే సామాన్యుడి పరిస్థితి ఏంటి, ఎమ్మెల్సీకి పోలీసులు కనీస భద్రత కూడా కల్పించలేరా , జడ్పీటిసి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ భయాందోళనలకు గురిచేసి గెలవాలని చూస్తున్నారన్నారు. ప్రజా స్వామ్యంలో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఎన్నికల స్వేచ్ఛను పోగొట్టే వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.పోలీసులు కేసు నమోదు చేసిన వారిని అరెస్ట్ చేసి విచారించి నిజానిజాలు తేల్చాలన్నారు.

## చేనేతలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం



**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వ పాలనలో చెదరిన చేనేత రంగానికి చేయూతనిచ్చి ఆ రంగానికి పూర్వ వైభవం తీసుకురావడంలో ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చేనేతలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకం, చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్‌టీని ప్రభుత్వమే భరించేలా నిర్ణయం చేసుకోవడం హర్షణీయం అన్నారు. వీటితో పాటు 5 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. చేనేత కార్మికులకు అవసరమైన శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కోవూరు మండలానికి 75 లక్షల వ్యయంతో చేనేత క్లస్టర్ మంజూరు చేయించిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా చర్యలు



**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అంతరించిపోతున్న పశు సంపదను మరింతగా పెంచడమే కాకుండా మేలుజాతి దూడల ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ తెలిపారు. గుంటూరు జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో మేలుజాతి సెక్స్ స్టార్టెడ్ సెమన్‌ను ఉపయోగించి ఆడ దూడలు పుట్టేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా రైతు కుటుంబంలో ఆదాయం పెంచే విధంగా ఈ సమావేశంలో పలు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్‌డీఏ అడిషనల్ సీఈవో సత్యవాణి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఎల్‌డీఏ చైర్మన్లు, అధికారులు ఉన్నారు.

## విపిఆర్, ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా 10వ తేదీన పలు శంకుస్థాపనలు



**బిట్రగుంట ఆగస్టు 7 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులు వేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఆగష్టు 10వ తేదీన చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన శంకుస్థాపన ల పనులను ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలను నెరవేర్చే పుణ్యక్షేత్రమైన బిలకూట క్షేత్రం చుట్టూ అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కోట్ల రూపాయల విలువైన పథకాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ. 1.6 కోట్లు దేవస్థానం నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా శంకుస్థాపన జరగనుందని తెలిపారు. గతంలో ఆగిపోయిన కోనేరును పూర్తిచేయడానికి వేమిరెడ్డి దంపతులు ప్రభాకర్ రెడ్డి మరియు ప్రశాంతి రెడ్డి ఇద్దరూ రూ. 2 కోట్లు విరాళంగా ప్రకటించి, కోనేరును పునర్నిర్మించేందుకు ముందుకొచ్చారన్నారు. దీని శంకుస్థాపన కూడా అదే తేదీన జరగనుందని తెలిపారు. విఐపీలు, అధికారులు, భక్తులకు వసతుల కోసం రూ. 2 కోట్ల నిధులతో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఎండోమెంట్ మంత్రి రామనారాయణ రెడ్డి మద్దతుతో నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే దానికి కూడా శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. రూ. 2.65 కోట్ల వ్యయంతో దక్షిణ గాలిగోపురం నిర్మాణానికి టెండర్లు పిలవబడినాయని. టిటిడి లో ప్రశాంతి రెడ్డి బోర్డు మెంబర్‌గా ఉండటంతో నిధుల పునర్మంజూరుతో ఈ ప్రాజెక్ట్ మళ్లీ ఊపందుకుందన్నారు. అమెరికాలో నివసిస్తున్న బచ్చు కృష్ణకుమార్ దంపతులు రూ. 2 కోట్లు పడమట గాలిగోపుర నిర్మాణానికి విరాళంగా ఇవ్వనున్నారని, శంకుస్థాపన కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో, వారి చేతుల మీదగా నిర్వహించనున్నామని తెలిపారు. కావలి కి చెందిన రమేష్ రెడ్డి స్వంతంగా నిధులు వెచ్చించి, భక్తుల కోసం బాత్‌రూమ్‌లు, కళ్యాణకట్ట నిర్మించేందుకు ముందుకొచ్చారని, ఇది కూడా త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు, రూ. 1.5 కోట్లతో 6,000 మంది కూర్చునే సామర్థంతో కళ్యాణ వేదిక నిర్మించనున్నామని, 36,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది ఉండబోతోందని, దాతలను ఈ కార్యక్రమానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ దేవతా కార్యాలలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా భాగస్వామ్యం కావాలని, స్వామివారి అనుగ్రహంతో మన గ్రామం, మండలం, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ శ్రద్ధ, విశ్వాసం, దాతల సహకారం, అధికారుల ప్రోత్సాహం ద్వారా ముందుకు సాగుతుండగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి సేవలో పాల్గొనాలని కోరారు. ఇది కేవలం ఆలయ నిర్మాణం మాత్రమే కాదని, దేవుని ఆశీస్సులతో సమాజాన్ని అభివృద్ధి చేసే యజ్ఞం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ నాగులవరం సొసైటీ అధ్యక్షులు చిలకపాటి. వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ గణేష్ కమిటీ గణేష్ ఉత్సవాల పోస్టర్ ఎమ్మెల్యేచే అవిష్కరణ



**కావలిరూరల్, ఆగష్టు7ప్రభాతవార్త :** కావలిలోని భగత్ సింగ్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల పోస్టర్‌ను గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి అవిష్కరించారు. కావలి ఉదయగిరి బ్రిడ్జ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ద్వితీయ వార్షికోత్సవ గణేష్ ఉత్సవాలకు సంబందించిన ఈ పోస్టర్‌ను కావలి టీడీపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి కమిటీ సభ్యులతో కలిసి అవిష్కరించారు.ఈ ఉత్సవాలు ఈ నెల 27 నుండి సెప్టంబరు 2వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. శ్రీ గణేష్ విగ్రహ ప్రతిష్టాపనా కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశిస్సులు పొంది, తీర్థ ప్రసాదాలను స్వీకరించ వలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి భగత్ సింగ్ గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐకాన్ సెల్ఫీ పాయింటన్‌ను సందర్శించిన నెల్లూరు మున్సిపల్ కమిషనర్

**కావలిరూరల్, ఆగష్టు7ప్రభాతవార్త :** కావలిలోని మాగుంట రోడ్డులో వున్న ఐకాన్ సెంటర్‌లోని 100 అడుగుల జాతియ జెండా సెల్ఫీ పాయింట్‌ను గురువారం నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వై. నందన్ సందర్శించారు.కావలి వచ్చిన ఆయన కావలి మున్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్‌తో కలసి ఈ జాతయ జెండాను సందర్శించారు. సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి గొప్పతనాన్ని కొనియాడారు.

## అండర్-17 బాక్సింగ్‌కు పీఆర్ఎన్ విద్యార్థినులు



**కోవూరు, ఆగసు7 ప్రభాతవార్త :** నెల్లూరులోని ఏసీ స్టేడియంలో గురువారం అండర్-17 బాక్సింగ్ విద్యార్థినుల బాలికల జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపికలో కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినులు కెజ గీతిక(46-48) కేటగిరిలోనూ, ఎన్ హర్షిణి(50-52 ) కేటగిరిలో ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి. సులోచన తెలిపారు. ఎంపికైన అండర్-17 బాలికల బాక్సింగ్ జట్టు గుంటూరు జిల్లాలో ఈ నెల 11,12,13,14 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు అండర్-17 బాలికల జిల్లా బాక్సింగ్ జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి ప్రత్యేకంగా అభినందించారు. ఇందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్లుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జేమ్స్ గార్డెన్‌లో రెండోవ రోజు కొనసాగుతున్న అనధికార నిర్మాణాల తొలగింపు





**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటరామపురం, జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో మూడు అనధికార నిర్మాణాల తొలగింపు ప్రక్రియను రెండవ రోజు గురువారం కమిషనర్ వై.ఓ నందన్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పట్టణ ప్రణాళిక విభాగం అనుమతించిన మేరకే భవనాల నిర్మాణాలను చేపట్టాలని, అతిక్రమించిన నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ రోడ్డు ఆక్రమణలను తొలగించండి కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మద్రాస్ బస్టాండ్ ఎ.సి సుబ్బారెడ్డి కూరగా యల మార్కెట్ ప్రాంగణం పరిసరాలలో రోడ్లను ఆక్రమి స్తూ వ్యాపారాలు నిర్వహిస్తూ, నిరంతరం ట్రాఫిక్ అంతరాయాలకు కారణంగా నిలుస్తున్న రోడ్డు మార్జిన్ దుకా ణాలను తొలగించి, తిరిగి ఏర్పాటు చేయ కుండా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంగణాలను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో పేరుకుపోయిన కూరగాయల వ్యర్థాలు, అత్యంత అపరిశుభ్రంగా ఉన్న మార్కెట్ పరిసర ప్రాంతాలు, జనావాసాల మధ్యనే తిరుగుతూ, రోడ్లపై విశృంఖలంగా సంచరిస్తున్న పశువులను గుర్తించిన కమిషనర్ సంబంధిత ప్రాంతపు శానిటేషన్ విభాగం ముగ్గురు సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్.హెచ్.ఓ ను ఆదేశించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేస్తున్న దుకాణదారులను గుర్తించి ఐదువేల రూపాయలు జరిమానాలను కమిషనర్ విధించారు.పెద్ద సంఖ్యలో వినియోగదారులు విచ్చేసే కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని నిరంతరం అత్యంత పరిశుభ్రంగా ఉంచి పారిశుధ్య ప్రమాణాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని దుకాణాదారులు, మార్కెట్ అసోసియేషన్ నిర్వాహకులను కమిషనర్ సూచించారు.

## విఆర్ స్కూల్లో సరైన విధానంలో జరగని అడ్మిషన్లు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** విఆర్ స్కూల్‌లో సరైన విధానంలో అడ్మిషన్లు జరగడం లేదని వైసిపి శ్రేణులు ఆరోపించారు. గురువారం నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైయస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ళ కిషన్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశిత్ రెడ్డి.. 4వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ షేక్ సందాని పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీదెళ్ళ కిషన్ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వి ఆర్ మున్సిపల్ స్కూల్ గురించి వాస్తవాలు మాట్లాడితే వాటికి సమాధానం చెప్పలేక టిడిపి నేత రూప్ కుమార్ యాదవ్ డైవర్షన్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యంగా వి.ఆర్ స్కూల్లో అడ్మిషన్ల ప్రక్రియ సరైన విధానంలో జరగలేదని కేవలం టిడిపి నేతలు సిఫారసు చేసిన వారికే విఆర్‌సిలో సీట్లు కేటాయించిన మాట వాస్తవం కాదా రూప్ కుమార్ యాదవ్ సమాధానం చెప్పాలన్నారు. ఈ అడ్మిషన్ల ప్రక్రియ పై తమ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి వాస్తవాలు మాట్లాడితే రూప్ కుమార్ యాదవ్ దానిపై అవాకులు చవాకులు పేలుతున్నాడని అన్నారు. రూప్ కుమార్ యాదవ్ ఈరోజు మీరు చెబుతున్నారే నారాయణ టీమ్ ద్వారా పేదలను గుర్తించి కేవలం పేద పిల్లలకే విఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు ఇచ్చామని చెప్పడం పూర్తిగా అవాస్తవం. అసలు పేద పిల్లలను గుర్తించడానికి వి టిమ్‌కు ఎలాంటి చట్టబద్ధత ఉంది.. పేద పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో సీట్లు కేటాయించాలంటే విద్యాశాఖ అధికారులు డిఇఓ,ఎంఈఓ ఆ పాఠశాల హెచ్ఎం అధికారులు సర్వే నిర్వహించి ఉండాల్సింది. విఆర్ మున్సిపల్ స్కూల్లో అడ్మిషన్ల ప్రక్రియను ఆ స్కూల్ వారే అప్లికేషన్లు ఇచ్చి తిరిగి వారే వాటిని స్వీకరించి ఉంటే అడ్మిషన్ల ప్రక్రియ సజావుగా జరుగుండేదని, ఇలా చేయడం పద్ధతి కాదని మాత్రమే మా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. టిడిపి కార్యకర్తల పిల్లలకే సీట్లు కేటాయించారని తమ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి చెబుతుంటే మీకు పట్టున్న డివిజన్లో సీట్లు ఇచ్చామని, చెప్పడం, సమాధానాలు చెప్పలేక దాటవేత ధోరణిలో మాట్లాడడమేనన్నారు. విఆర్ మున్సిపల్ స్కూల్‌కి నారాయణ వారు అందజేసిన మెటీరియల్స్‌లో వారి కళాశాలల ర్యాంకులు, ఫోటోలు ప్రచురించి ఇవ్వడం సరి కాదని ఇవ్వదలచిన వారు వెంకటగిరి రాజా వారి చరిత్రను ఆ పుస్తకాలపై ప్రచురించి ఇస్తే అది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని చెప్పారని అన్నారు. స్కూల్ బస్సులకు 5 కోట్ల రూపాయలు, స్నాక్స్‌కు 5 కోట్ల రూపాయలుమున్సిపల్ శాఖ నుంచి విత్ డ్రా చేసుకొని అప్పనంగా మంత్రి నారాయణ దోచుకున్నారని మా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నిస్తే దానికి మీ నుంచి సమాధానం లేదు. రూప్ కుమార్ యాదవ్ ప్రెస్ మీట్ పెట్టిన విధానం చూస్తుంటే, కూటమి ప్రభుత్వ అసలు సిసలైన డైవర్షన్ పాలిటిక్స్ ఇది కదా అన్న విషయం ప్రజలకు అర్థమవుతుందన్నారు. విఆర్‌సి స్కూలు ప్రారంభం రోజునే మంత్రి లోకేష్ ముందు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వి ఆర్ స్కూల్ మునిసిపల్ స్కూల్‌గా ఏ విధంగా మారిందో తనకు అర్థం కావడం లేదని చెప్పిన, దానికి ఈరోజుటి వరకు సమాధానం లేదు. మీరు ఒక్క స్కూల్‌ను అభివృద్ధి చేసి ఇలా చెప్పుకుంటున్నారే గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు కింద. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి ఆ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయి వసతులు తీసుకురావడం జరిగిందన్నారు. మా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేసే వారు కాదని ఆధారాలు ఉంటేనే వాటి గురించి కచ్చితంగా మాట్లాడతారని అది రూప్ కుమార్ యాదవ్ తెలుసుకోవాలన్నారు. రూపు కుమార్ యాదవ్ మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చి మూడు సంవత్సరాలే అని పదేపదే చెప్పడం రూప్ కుమార్ యాదవ్ అవివేకమేనన్నారు. చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చి మూడేళ్లయిన వచ్చిన మొదటిసారి టీచర్స్ ఎమ్మెల్సీగా గెలుపొంది చరిత్ర తిరగరాశారన్న విషయాన్ని రూప్ కుమార్ యాదవ్ గుర్తుంచుకోవాలన్నారు. చంద్రశేఖర్ రెడ్డి సమర్థవంతమైన నాయకత్వం కలిగిన వారు కాబట్టే జగన్మోహన్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గ అబ్జర్వర్‌గా, అలాగే నెల్లూరు సిటీ అబ్జర్వర్‌గా, అలాగే వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులుగా, అలాగే వైఎస్ఆర్సిపి టీచర్స్ విభాగం అధ్యక్షులుగా, నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్‌గా, ప్రస్తుతం వైఎస్ఆర్ సీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇలా ఎన్నో పదవులు అప్పగిస్తే వాటన్నింటినీ బాధ్యతాయుతంగా నిర్వహించారని తెలిపారు. ఇకనైనా రూప్ కుమార్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా ప్రెస్ మీట్ పెడితే బాగుండేదని హితవు పలికారు. విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశిత్ రెడ్డి తమ నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విఆర్ మున్సిపల్ స్కూల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనుల గురించి ప్రస్తావిస్తే ఈరోజు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ దానికి సమాధానం చెప్పలేక ఏవేవో మాట్లాడుతున్నారని అన్నారు. మా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అడిగిన ఒక్క ప్రశ్నకైనా మీ దగ్గర సమాధానం ఉందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలకు ఖచ్చితమైన ఆధారాలు ఉంటేనే చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతారని అన్నారు. విఆర్ మున్సిపల్ స్కూల్‌కు నారాయణ ఇచ్చిన నోటు పుస్తకాల గురించి ఎవరు తప్పు పట్టడం లేదని అందులో వారి విద్యాసంస్థలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ వేసుకోవడం సరికాదని మాత్రమే చంద్రశేఖర్ రెడ్డి గారు చెప్పారని అన్నారు. స్పాన్సెడ్ బై నారాయణ అని వేసుకొని ఉంటే ఎవరికి అభ్యంతరం ఉండేది కాదన్నారు. వి ఆర్ మున్సిపల్ స్కూల్లో పిల్లలకు ఇస్తున్న పుస్తకాల్లో వెంకటగిరి రాజావారి చరిత్ర ఉంటే బాగుండేదని, మాత్రమే చంద్రశేఖర్ రెడ్డి చెప్పారని అన్నారు. మున్సిపల్ స్కూల్లో పేద పిల్లలకు అడ్మిషన్లు ఇచ్చేందుకు విఆర్ టీమ్ ద్వారా సర్వే చేయడం సరికాదని ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమన్నారు. ఎన్ టీం ద్వారా సర్వే చేయించి కేవలం టిడిపి కార్యకర్తల పిల్లలకే వి ఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు కేటాయించుకున్నారన్నది, వాస్తవం కాదా అన్నది రూప్ కుమార్ యాదవ్ చెప్పాలన్నారు. నిజాలు దాటిపెట్టి ఈరోజు రూప్ కుమార్ యాదవ్ అన్ని అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. పదే పదే చంద్రశేఖర్ రెడ్డిని మీరు రాజకీయాల్లోకి వచ్చి మూడేళ్లే మీకేం తెలుసు అని రూప్ కుమార్ యాదవ్ విమర్శిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. సమర్థత ఉన్న నాయకులు కాబట్టి జగన్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఎన్నో పదవులు అప్పగిస్తే వాటిని దిగ్విజయంగా నిర్వహించారని తెలిపారు. ఈ రోజు జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, అలాగే జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని తెలిపారు. నాలుగో డివిజన్ ఇంచార్జ్ షేక్ సంధాని, రూప్ కుమార్ యాదవ్, ప్రెస్ మీట్ పెట్టి చంద్రశేఖర్ రెడ్డి గురించి మాట్లాడిన మాటలు ఎంతో బాధ కలిగించాయి. చంద్రశేఖర్ రెడ్డికి రాజకీయ అనుభవం తక్కువేమోగాని విద్య సంస్కరణల పట్ల ఎంతో ముందు చూపు ఉన్న నాయకుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అన్నారు. ఈరోజు విఆర్ మున్సిపల్ స్కూల్లో టిడిపి వారి పిల్లలకే సీట్లు కేటాయించారని చంద్రశేఖర్ రెడ్డి వాస్తవాలతో సహా నిరూపిస్తే దానికి రూప్ కుమార్ యాదవ్ సమాధానం చెప్పలేకపోయారన్నారు. నా ముందే మా డివిజన్‌లో టిడిపి నేత వారి కార్యకర్తలకి విఆర్సి స్కూల్లో అడ్మిషన్ల కోసం అప్లికేషన్లు స్వీకరించడం నేను చూశాను అన్నారు. రూప్ కుమార్ యాదవ్ ప్రెస్ మీట్‌లో ఆ డివిజన్‌కి ఇచ్చామన్నారు. ఈ డివిజన్‌కి ఇచ్చాము. ఆ డివిజన్లు అన్ని వైఎస్ఆర్ సీపీకి పట్టున్న డివిజన్లని చెప్పడం సమాధానం దాటవేసే ధోరణి అన్నారు. నెల్లూరులో ఏ డివిజన్లో సీట్లు కేటాయించిన అది టిడిపి కార్యకర్తల పిల్లలకు మాత్రమే విఆర్ మున్సిపల్ స్కూల్లో సీట్లు కేటాయించారని అన్నారు. రూప్ కుమార్ యాదవ్, ఈ విషయంపై అవగాహనతో ప్రెస్ మీట్ పెట్టి ఉంటే బాగుండేదన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి



**నెల్లూరు క్రైమ్ ఆగస్టు 7, ప్రభాతవార్త :** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిం చడం అమలు చేయడంలో వేదాయ పాలెం పోలీసులు ముందు వరుసలో నిలుస్తున్నారు. జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్, నగర డిఎస్పి సింధు ప్రియా ఆదేశాల మేరకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎటువంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనే ఉన్నతాధికారుల ఆదేశాలను తు.చ. తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిఐ కె శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి బుజబుజ నెల్లూరు, భగత్‌సింగ్ కాలనీ, రామ్‌నగర్, సమతా నగర్ ఏరియా లలో కాలినడకన పెట్రోలింగ్ చేస్తూ స్థానికులను అప్రమత్తం చేస్తున్నారు. రౌడీ షీటర్‌ల కదలికలపై స్థానికులను విచారించి రౌడీ షీటర్‌ల గురించి ఆరా తీస్తున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, స్థానికుల శాంతి భద్రతలకు విఘాతం కలిగిన వెంటనే తనకు ఫోన్ చేయాలని వారికి సూచించారు. ప్రజల సహకారంతోనే అసాంఘిక శక్తులను అదుపు చేయగలమని ఆయన పేర్కొన్నారు.

## జీజీహెచ్‌లో నాగర్పమ్మ దేవస్థాన మొదటి వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు నగరంలోని ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లోని నాగర్పమ్మ దేవస్థానంలో వినాయకుని, సుబ్రహ్మణ్య స్వామిని నెలకొల్పి ఏడాది అయిన సందర్భంగా తొలి వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాస్పిటల్‌కి వచ్చిన రోగులతో పాటు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మదవర్తి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు మొగరాల సురేష్, హాస్పిటల్ ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్ మాధవి, ఆర్ఎంఓ కళారాణి, డీసీ మహేశ్వరరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్, నాగమ్మ వనజా, లతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 25.287 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), ఆగష్టు7ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో గురువారం ఉదయం నాటికి జళాశయంలో 25.287 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 2200క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా,జళాశయం నుండి హెడ్ రెగు ్యలేటర్ ద్వారా 1880క్యూసెక్కులు, లో లేవల్ స్లూయిస్ ద్వారా 90 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిస్ నుండి 100క్యూసెక్కులు చొప్పున మొత్తం 2070 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.